


"రచయితలంతా పరాకుగా వుంటారా? లేక పరాకు వున్నవాళ్లే రచయిత లవుతారా?" పరమహంసను చూచిన వాళ్లకు ఆ అనుమానం కలుగుతుంది.

రచయితగా దేశంలో ఎంత పేరు ప్రఖ్యాత లున్నాయో పరమహంసకు అంత పరాకు వుంది. అతని పరాకు చేష్టలు కాలేజీలో తోటి లెక్చరర్లకు, విద్యార్థులకు సరదాగా మాట్లాడుకొనే టాపిక్స్. కానీ యింట్లో అతని భార్యకు అవి పరీక్షా సమయాలు! చిరాకు కారణాలు!

చిత్రమేమంటే పరమహంస తనకు పరాకన్న విషయాన్ని ససేమిరా అంగీకరించడు. 'కాంపెన్సేషన్ అది. నాకు ఆలోచించే విషయంపైన ఏకాగ్రత జాస్తి. అప్పుడు ఎవరేం చెప్పినా గుర్తుండవు. ఆలోచించే విషయం తప్ప మరో అంశం గుర్తుండదు. ఏకాగ్రతకు, పరాకుకు భేదం తెల్సుకోకపోతే ఎలా?'

'నీకు పరాకన్న విషయాన్ని పరాకులో మర్చిపోయి వుంటావులే.'

పరమహంస, చెవులు పగిలిపోయేలా ఎలక్ట్రిక్ బెల్లు మోగినా విన్పించుకోకుండా క్లాసు చెప్తాడు కాని, క్లాసులో పాఠం చెప్ప టానికి పుస్తకాలు చూడడు. విద్యార్థి ఎవరన్నా బెల్ అయిందని గుర్తుచేస్తే పాఠం ఆపి 'ఇది ఎన్నోపిరియడ్?' అని అడుగుతాడు. కాని బెల్ కొట్టగానే క్లాసుకు వెళ్లటం ఎప్పుడూ మర్చిపోడు.

ఇంట్లోను అంతే. ఎప్పుడూ రాస్తూనో, చదువుతూనో వుంటాడు. ఎవరన్నా అహ్వా నించి తీసుకెళ్తే తప్ప ఎక్కడికీ వెళ్లడు. కాలేజీ... యిల్లు... పొట్టి 'యింటి పక్షి.'

రాస్తుంటే సింహాసనంలాంటి ఆ కుర్చీ, చదువుతున్నప్పుడు ఫేనుక్రింద పడకకుర్చీ... లేకపోతే పట్టెమంచం అతని స్థావరాలు. రాస్తున్నా, చదువుతున్నా ఫేను తిరుగు తుండాల్సిందే. రేడియోలో ఏదోపాట మోగు తుండాల్సిందే. ఏది ఆగినా మూడ్ పోతుంది. మామూలు మనిషవుతాడు. వంటింట్లో భార్య దగ్గరి కెళ్తాడు.

'ఇవాళ ఏం కూర చేస్తున్నావ్?'

'అదేమిటండీ. కాకరకాయ వేపుడు చేయ మని పొద్దున మీరేగా చెప్పేరు?'

'ఓహో... చెప్పేనుకదూ? అవున్లే...'

పరమహంస రాసుకొనే కుర్చీ సింహద్వారం దగ్గరే వుంటుంది. ఇంట్లోకి ఎవరు వెళ్ళినా అతని ముందు నుంచే వెళ్ళాలి.

'ఏమండీ. కుక్క వచ్చి అన్నం తిని పోయిందండీ. చూస్తుంటానన్నారుగా?'


'చూస్తూనే వున్నాగా ?'

పరమహంస చూస్తూనే వుంటాడు. కాని దొంగలుపడి దోచుకుపోయినా పట్టించుకో లేనంత పరాకులో వుంటాడా సమయంలో. అందుకని పరమహంస భార్య అతనికి ఏ పని చెప్పదు. ఇంటి పనులు, బయటి పనులు అన్నీ తనే చేసుకొంటుంటుంది.

ప్రాత, చదువు లేనప్పుడు పరమహంస భార్యా పిల్లలతో సర్దాగా కాలక్షేపం చేస్తాడు. కుటుంబ సభ్యులతో అనుబంధం జాస్తి. పిల్లలంటే అతనికి మరీ ప్రాణం! ఇల్లువదిలి పరాయి వూళ్ళో వారం రోజులు వుండటం గగనమే! అసలు ప్రయాణాలంటేనే పరమ హంసకు భయం.

"పరమహంస పెద్ద రచయిత అని పేరే కానీ ఏ మాత్రం సరదాలేదు. ఎప్పుడూ ఇల్లూ... పుస్తకాలూ... భార్యాపిల్లలూ... రచయిత యింత నేరో ప్రపంచంలో వుంటే ఎలా? పైగా పెద్ద ప్రపంచాన్నంతా చూచినట్టు... రకరకాల మనుష్యుల మనస్తత్వాలను స్వయంగా సృష్టి చేసినట్టు రచనలు! భోజా. హిపోక్రసీ..."

నిజమే. యింత లిమిటెడ్ వరల్డ్‌లో




300 METHODS TO MAKE MONEY అన్న మా పుస్తకం పుస్తకాల మూడవ వార్షికోత్సవం సందర్భంగా రు 10,000/- విలువగల బహుమతులను గెలుచుకోండి.

''మీ అభిమాన సినీతారను ఎంపిక చేయండి'' అన్న పోటీలో పాల్గొని విలువైన బహుమతులు గెలుచుకోండి

ప్రథమ బహుమతి : రు 2,000 లేదా టి.వి.

రెండవ బహుమతి : టేప్‌రికార్డర్ లేదా రు 1,000

మూడవ బహుమతి : ట్రాన్సిస్టర్ లేదా మిక్సీ లేదా చేతి గడియారం దరలో వగం


విక్రయాలను ప్రోత్సహించే కార్యక్రమం యిది. సభ్యత్వాన్ని పెంచటమే ఈ ప్రకటన ఉద్దేశం.

మీరు చేయవలసినది :

ప్రక్కనిచ్చిన, సంఖ్యలతో కూడిన ఫోటోలలో అత్యంత ప్రజాదరణగల హీరోను ఎంపిక చేసుకుని 1వ, 2వ, 3వ స్థానాలను నిర్దేశించండి. ఇదే మాదిరిగా స్త్రీ తారలను కూడా ఎంపిక చేయండి

నిబంధనలు :

ఒక కుటుంబంవారు ఒకే ఒక ఎంట్రీని పంపుకోవాలి. ఎంట్రీని తెల్లకాగితం మీదగాని లేదా పోస్ట్ కార్డు మీదగాని పంపుకోవచ్చు. మీరు చేసిన మంచి సూచనలకు బహుమతులు లభిస్తాయి. ఫలితాలు వెలువడిన వెంటనే గెలుపొందినవారికి తెలియజేస్తాము మేనేజిమెంట్‌వారిదే అంతిమ నిర్ణయం. 15 దినాలలో మీ ఎంట్రీని పంపుకోండి, మీ అభిప్రాయం ఇంగ్లీషులోగాని లేదా హిందీలోగాని రాయండి.




**KING TRADERS,**
10315, Eastpark Road, Karol Bagh, NEW DELHI-5.


# పరాకు

బ్రతుకు వెళ్లబోస్తూ సర్వజ్ఞుడిలా తను యిన్ని రచనలు ఎలా చేయగలుగుతున్నాడు? పరమహంసే ఆశ్చర్యపోతుంటాడు!

అలాంటి పరమహంస కుటుంబసమేతంగా ఓ బంధువుల యింట్లో పెళ్లికి వెళ్లవల్సి రావడంతో అసలు కథ ఆరంభమయింది!

* * *

పెళ్లికొడుకు పరమహంస భార్యకు స్వయంగా మేనమామ కొడుకు. వాళింటికి చాలాసార్లు వచ్చాడు. పరమహంసతో మాట్లాడేడు కూడా.

'మా ప్రభు గాడికి పెళ్లంటండీ. శుభలేఖతోపాటు వుత్తరమూ రాసేడు' అంది పరమహంస భార్య కమల పోస్ట్‌లో వచ్చిన వుత్తరాల బొత్తిలో ఆ వుత్తరం తెచ్చి చదివి...

'పత్రికల వాళ్లెవరి దగ్గర్నుంచీ వుత్తరాలేం రాలేదూ? పది కథలు వివిధ పత్రికల్లో పెండింగ్ వున్నాయి గదా?'

కమల ఆనందం భర్త ప్రశ్నతో చప్పగా చల్లారిపోయింది. చిరాకొచ్చింది.

''మీ కథలు, పత్రికలు — ఎప్పుడూ అదే కలవరింతా? మా ప్రభు పెళ్లంటండీ?'

'ప్రభు! ఎవడు?' అన్నాడు వుత్తరాల బొత్తిని పరిశీలిస్తూ తాపీగా పరమహంస.

'ఖర్మ! మా మేనమామ కొడుకండీ. హైదరాబాద్‌లో పని చేస్తున్నాడు కదా?'

'ఓహో! అతనా? గుర్తుకొచ్చాడులే!... 'వంశాంకురం' కథ స్వీకరించబడిందోయ్'

'మిమ్మల్ని రమ్మని రాసేడు. అసలు వుత్తరం మీకే రాసేడు. చూడండి.'

'అలాగే వెళ్దాం. సాయంకాలానికా?' ఓ సాహిత్య సంస్థ నుంచి వచ్చిన వుత్తరాన్ని చూస్తూ అన్నాడు.

'సాయంకాలం ఏమిటండీ? సినిమా కెళ్లటం అనుకొన్నారా? పెళ్లి ఇంకా పదిరోజు లుంది. మనకు దగ్గరే - పెళ్లికూతురు వాళ్ల వూరు. వాళ్ళు అక్కడనుంచి తరలివచ్చేరోజు, అండీ, రాసేడు మామయ్య. ఆ రోజుకి మనం పెళ్లిపార్టీతో కలిస్తే సరి! అందరం కల్సి...'

'నీకు అసలు బుద్ధిలేదు కమలం. పెళ్లికి పోకుండా పార్టీకి పోతే ఏం బాగుంటుంది? అందులోనూ మీ బాబాయ్ కూతురు పెళ్లంటున్నావ్?'

# కాలగతి!

అసహ్యమైన గొంగళి పురుగువని
అపహాస్యము చేసేవు నాడు
రంగు రంగుల సీతాకోక చిలుకగా
మారాను చూడు
వంపుసొంపుల్ని వయసు సొగసుల్ని
చూసుకొని మురిసిపోతున్నావు నేడు
ముడతలు పడే వృద్ధాప్యం
ముంచుకురాక మానదు ఏదో ఒకనాడు!

— రాణీమాలిని

పోస్ట్‌లో వచ్చిన వుత్తరాల మూడ్‌లో వున్న భర్తతో మాట్లాడటం తనది బుద్ధి తక్కువ అని అప్పటికి గ్రహించింది కమల!

తీరా పెళ్ళి పార్టీతో కలవటానికి పక్క వూరికి బయలుదేరాల్సిన రోజుకి పరమహంస రాస్తున్న నవల పూర్తికాలేదు. చివరి దశలో వుంది. ఆ దశలో బ్రేక్ పడితే మరేమన్నా వుందా?

'పెళ్ళి ఎల్లుండి కదా? నేను రేపు సాయంకాలం బయల్దేరి వస్తాలే కమలా — ప్లీజ్...'

కమల చిన్నబుచ్చుకొంది. భయపడింది. 'ఒక్కడినీ వదిలేసి వెళ్తే యిల్లు దొంగలకి అప్పచెప్పేసినట్లే? పైగా పెళ్ళి సంగతి మర్చిపోడూ?'

'మమ్మీ, స్కూల్లో రేపు డిబేట్. ప్రైజు నాదే. నేను నీతో రాను. రేపు నాన్నతో వస్తా' ఏడోక్లాసు వెధవ లిటిగేషన్ పెట్టేడు.

'మా హెడ్ మిస్ట్రెస్ ఒక్కరోజు కన్నా ఎక్కువ లీవ్ యివ్వనంది. మా స్కూలు స్ట్రిక్టు. సెలవు పెట్టకుండా వెళ్తే పేరు కొట్టేస్తారు. నేనూ డాడీతోనే వస్తా' అప్పర్ కేజీ చదివే అనుపమ ప్రాబ్లం అది.

పిల్లలిద్దరూ రానంటంతో కమల చప్పబడింది.

'మనం వెళ్దాం మమ్మీ. మామయ్యకు వుత్తరం రాసేంగదా? నాన్నగారు, చెల్లి, తమ్ముడు రాకపోతేనేం? మనకు భయమా?' పెద్దపిల్ల కోపంగా అంది.

చివరికి కమల పెద్ద పిల్లతో అనుకొన్న విధంగా ఆరోజు వెళ్లేటట్లు, పరమహంస పిల్లలిద్దరినీ తీసుకొని మర్నాడు నేరుగా పెళ్ళి జరిగే వూరికి వచ్చేటట్లు నిర్ణయం జరిగింది.

'ఒరేయ్ సాంబూ...అనూపా...నాన్నగారు పెళ్ళి సంగతి మర్చిపోతారు. మీరూ మర్చిపోకండేం? తప్పకుండా బయల్దేరి రండి— నాన్న బద్ధకిస్తే బలవంతం చేసి తీసుకురావాలి. తెల్సిందా?'

యిలా ఎన్నో జాగ్రత్తలు పిల్లలకి, భర్తకి కూడా చెప్పేక కమల పెళ్ళికి బయల్దేరి వెళ్ళింది.

* * *

ఆ రోజు కాలేజీకి సెలవు పెట్టి దీక్షగా కూర్చొని నవల పూర్తిచేసి పోస్టు చేసేడు పరమహంస. పోస్ట్‌చేసి యింటికొస్తుంటే మరో నవలకు యితివృత్తం దొరికింది. అది శాస్త్ర బుర్రలోకి దూరి గజిబిజిగా గందరగోళం చేయసాగింది.

''అవునూ సాంబూ. మీ అమ్మ ఏదీ? ఎక్కడికెళ్ళింది? కాఫీ యివ్వమని చెప్పు' అంటూ ఫేను క్రింద పడక్కుర్చీలో కూర్చొని కళ్ళు మూసుకొన్నాడు పరమహంస.

సాంబు డిబేట్‌లో ఫస్ట్ వచ్చిన హుషారుతో వున్నాడు.

'ఏమిటి డాడీ ఏ చిరాకు? ఏ చిరాకు పోవటానికి నా దగ్గర ఓ మందు వుంది. కాస్సేపు నా వైపు చూడు. నేను చెప్పేది విను' అంటూ డిబేట్‌లో మాట్లాడి వచ్చిన దాన్ని ఓ పదినిముషాలు అనర్గళంగా ఆటోమేటిక్ రైఫిల్ పేల్చినట్లుగా మాట్లాడేడు.

ఆ దెబ్బతో పరమహంస 'మూడ్' పోయింది. నవల యితివృత్తం మనసు పొరల్లో దాక్కొంది.


అనుపమ వచ్చాక ముగ్గురూ వూరికి బయల్దేరేరు. రైలుస్టేషన్‌కువెళ్ళి టిక్కెట్లు తీసుకొని రైలు ఎక్కేరు. అప్పుడు సాంబూకు గుర్తుకొచ్చింది అసలు విషయం—

'నాన్నా! అమ్మ శుభలేఖ దాచిపెట్టివెళ్ళిన బేగ్ ఏది?'

'మంగలి పొదిలా అదెందుకురా ప్రతిచోటికి? కావాలనే యింట్లో వదిలేసివచ్చా—'

'మరి మనం ఏ వూరు వెళ్ళాలో నాకు గుర్తులేదు, నీకు గుర్తుందా?''

'టిక్కెట్టు తీసుకొన్నాంకదురా. ఏమిటా



కెంగారు ? నీకు చిన్నతనంలోనే మతి పోతోందే !'

'అది రైలుస్టేషన్ నాన్నా. అక్కడినుంచి మనం పెళ్ళికూతురు వాళ్ళ వూరికి బస్సెక్కి వెళ్ళాలి కదా ? ఆ వూరు పేరు తెల్సా ? ఆ వివరాలున్న శుభలేఖ ఆ సంచిలో వుంది.'

పరమహంసకు గుండె పగిలింది. రైలు కదిలింది !

* * *

రైల్లో ప్రయాణం చేస్తున్నంతసేపు ముగ్గురూ కట్టుకట్టుగా, విడివిడిగా ఆలోచించగా ఆలోచించగా తాము పెళ్ళికి వెళ్ళాల్సిన వూరుకు 'క్లూ'లు చిక్కేయి. అందులో ముఖ్యమైనది ఆ వూళ్ళో వో ప్రఖ్యాతిచెందిన గుడి వుంది. పక్కనే కొండ వుంది. ఏరు కూడా ఏదో చిన్నది వుంది.

'మీకు పాతగుళ్ళంటే ప్రాణం కదండీ. ఆ వూళ్ళో వో పాతగుడి వుందిట. శిల్ప సౌందర్యంతో వుంటుందట. ప్రభు రాసేడు. పైగా మీకు మంచి మూడ్ రావటానికి అక్కడ వో చక్కటి కొండ, చిన్న నదికూడా వున్నాయట ! యింకేం ? నాలుగు నవలలకు, పది కథలకు థీములు ఆలోచించుకోవచ్చు మీరు పెళ్ళికొచ్చి' కమల ఎప్పుడో వెగటాళిగా భర్తతో అన్న మాటలే ఆ క్లూకు ఆధారం.

రైలు దిగాక పరమహంసకు మరో బ్రహ్మాండమైన ఆలోచన వచ్చింది.

'ఒరేయ్ సాంబూ, పెళ్ళికి మనలాగే అటో యిటో వాళ్ళు చాలామంది వస్తుండ వచ్చుగా, యీ ప్రయాణీకుల్లో. అలాంటి వాళ్ళెవరయినా వున్నారేమో పరిశీలించు. అదుగో ... ఆ గుంపుగా పోయే జనాన్ని ఎక్కడికెళుతున్నారో అడిగిరా. వెళ్ళు. వాళ్ళు మనంవెళ్ళే పెళ్ళికే అని నా సిక్స్త్ సెన్స్ చెప్తోంది.

సాంబు పరుగెత్తుకుంటూ ఆ గుంపు దగ్గరికెళ్ళి విషయాలు సేకరించి వచ్చాడు.

'ఆ గుంపు వెళ్ళేది పెళ్ళికే. వాళ్ళు వెళ్ళే వూర్లో దేవాలయం వుంది, కొండ వుంది, చిన్న పిల్లా ఏరు కూడా వుంది. కాని వాళ్ళు వెళుతున్నది వివరింట్లోనో పెళ్ళికి కాదు; మగపెళ్ళివాళ్ళు వీళ్ళే !'

'పోనీ ఆ వూరు పేరు కనుక్కోక పోయావా ?'

'కనుక్కొన్నాగా ! ఆ వూరు పేరు తిప్పరాజాపల్లె.'

# ప రా కు

'ఆ...అదే అదే... పల్లె... శుభలేఖలో ఆ పేరే చదివినట్లు గుర్తు !'

తీరా బస్సు డిపోకి వెళ్ళి విచారిస్తే, తిప్పరాజాపల్లె అనే వూరికి బస్సులే లేవు. ఆ వూరు అక్కడికి రెండుమైళ్ళ దూరంలో వుంది.

'ఆ వూరికి బస్సుంది నాన్నా. ఆ వూరితోనే ఆగిపోతుంది కూడా. అమ్మ అనుకొంటుంటే విన్నాను. నాకుగుర్తొచ్చింది' అనుపమ మరో క్లూ యిచ్చింది.

'అవును, నాతోనూ అదే చెప్పింది. పాపం. మరీ మరీ చెప్పింది' అన్నాడు పరమహంస దీనంగా.

* * *

విచారించగా విచారించగా గుడి, కొండ, చిన్న ఏరు వుండి నేరుగా బస్సు వుండి 'పల్లె'తో అంతమయ్యే వూర్లు రెండు తేలేయి. ఆ సెంటర్‌కి అప్పరాజాపల్లె దక్షిణాన వుంటే, ముప్పరాజాపల్లె వుత్తరం వైపు వుంది. రెంటిలో ఏది ?

బొమ్మా బొరుసూ వేస్తే అప్పరాజాపల్లె వచ్చింది. సరిగ్గా ఆ సమయంలోనే అప్పరాజాపల్లె బస్సు వచ్చింది. బలశాలురకు, బుద్ధిశాలురకు మాత్రమే అందులో ప్రవేశం చిక్కింది. ఆ తర్వాత మరి రెండు గంటలక్కాని అప్పరాజాపల్లెకు బస్సు లేదు.

'పోనీ ముందు ముప్పరాజాపల్లెకు వెళ్ళి చూసొస్తే ?'

ముప్పరాజాపల్లె వెళ్ళాల్సిన బస్సు అరగంట క్రితం రావాల్సింది అప్పుడే తెల్సింది. ఆబస్సు చెడిపోయిందనీ, కనుక రాదని! మళ్ళా బస్సు రెండు గంటల తర్వాతే.

ఆలోచిస్తూ పీటలో. రోడ్డుమీద నిలబడ్డాడు పరమహంస. ఓ కారు వచ్చి అతని ముందు ఆగింది!

'హలో కవిగారూ? మీరు? యిక్కడ? ప్లెజెంట్ సర్‌ప్రైజ్ !'

అప్పరాజా, ముప్పరాజా పల్లెలకు వెళ్ళే బస్సులను గురించి కథ ఎలా రాయటమా? అని ఆలోచిస్తున్న పరమహంస ఆ మాటలు అన్న అతడిని వెంటనే గుర్తించలేదు.

'నేనండీ వామనరావును. గుర్తుపట్టలేదా?'

వామనరావు సినిమా ప్రొడ్యూసర్. రెండు హిట్లు, మూడు ఫ్లాప్‌లు, వొక యేవరేజ్ సినిమాలు ఆయన కాతాలో వున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం వోసారి పరమహంసకు పరిచయం.

కారులో జనం అంతా క్రిందికి దిగేరు, తెరవెనుక జీవులు. అంచేత జనం మంచి ప్రమాదం లేకపోయింది. పరిచయాలయ్యాయి పిల్లలతో సహా పరమహంసను కాఫీకని హోటల్లోకి లాక్కెళ్ళేరు.

'నా బస్సు...'

'వెధవబస్సు కారులో డ్రాప్ చేస్తాం సార్. ఎక్కడికెళ్ళాలో చెప్పండి.'

ఎలా చెప్పాలో తెలీక పరమహంస ఇబ్బంది పడుతుంటే సాంబు విషయమంతా చెప్పేడు.

'అయితే యింకేం? లొకేషన్ సెలక్షన్‌కు మేముముప్పరాజాపల్లెవెళుతున్నాం.మీరూరండి'

కాఫీలయ్యాక కారు దగ్గరికొచ్చారంతా. వామనరావు స్వయంగా బెక్‌డోర్ తెర్చి పరమహంసకు లోపలికి దారి చూపించాడు. అటు

## జానపద కథల విశిష్టత

జానపద కథల్లో సంఘటనల ఔచిత్యాలను గురించి తర్కించే రోజులు పోయాయి. జానపద కథలు ప్రయోజనకరమనీ, బాలల మేధస్సుకు పదును పెట్టి వారిలో నిర్మాణాత్మకమైన మార్పులు తెచ్చి కార్య సాధకులుగా తీర్చి దిద్దగలవని పలు దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉదాహరణకు రాజుల కథలో, ప్రతి రాజ కుమారుడికి ఏదో ఒక సాహస కార్యం వుంటుంది. ఎన్ని అవరోధాలు, అవాంతరాలు వచ్చినప్పటికినీ, అనుకున్న దానిని సాధించి తీరుతాడు. చెప్పే విధానాలలో మార్పు ఉండవచ్చు. కానీ లక్ష్యం ఒక్కటే కావటం వలన, ఆ లక్ష్య సాధన వైపు బాలల మనసు పరుగులు తీస్తుంది. ఇటువంటివే మిగిలినకథల్లో కూడా కోకొల్లలుగా ఉన్నాయి. ఇవన్నీ బాల బాలికల మెదడుకు పదునుపెట్టి వారి మానసిక పరిపక్వతకు దోహదం చేయగలవు.

ఆంధ్రపత్రిక దినపత్రికలో
ఆడవాళ్లకి అన్నీ ఆకర్షణలే వెలువడుతున్నాయి !


# స్త్రీల దృష్టిలో మీరు చాలా పొట్టివారా?



తన వాళ్లైన పురుషుడు పొడవుగా వుండాలని ప్రతి స్త్రీ కోరుకుంటుంది. జీవితంలో ఏ రంగంలో నైనా సరే, వ్యక్తికి ప్రగతి తెచ్చిపెట్టే ముఖ్యకారణాలలో ఒకటి వ్యక్తి ఎత్తు.

ఇపుడు మీరు మీ ఎత్తును కేవలం 10 రోజుల్లో లేక అంతకు తక్కువ కాలంలో 5-15 సెం.మీ. పెంచుకోగలరు.

హామీతో కూడిన న్యూ హైట్ పద్ధతి, ఎత్తు ఎలా పెంచుకోగలరో తెల్పుతుంది. లేకపోతే మీ పైకం వెంటనే వాపసు చేయబడును.

సాగదీసే యంత్రాల అవసరం లేదు — బాధాకరమైన పద్ధతుల అవసరం లేదు. ఖరీదైన మందుల అవసరం లేదు.

"ఇదిగో. మీరు ఎత్తును అధికం చేసుకోగలగడానికి ఇదే ఋజువు!"

ఇదివరలో, బాల్యావస్థ దాటగానే ఎత్తు పెరగడం ఆగిపోతుందని విజ్ఞానవేత్తలు అభిప్రాయపడ్డారు. కాని, ఇటీవల లభ్యమైన వివరముల ప్రకారం వారి అభిప్రాయం అసత్యం అని ఋజువయింది. మనుష్యుని ఒక ఉదాహరణ: జేస్‌లార్ అలగార్డ శతులలో, ఇంత వినికే చేయి సాధారణంగా రెండో చేతి కంటే 2-3 అంగుళాలు ఎక్కువ పొడవుగా వుంటుంది. ఈ అదనపు పొడుగు బాల్యావస్థ దాటిన పిమ్మటే పొందడం జరిగింది అటుగాక్ష తమ అంగాల పొడుపు పెంచుకోగల్గినపుడు, మీరు కూడా మీ కాళ్ల పొడుగునే కాదు మిగిలిన పూర్తి దేహపు పొడుగును పెంచుకోవడం సాధ్యం. దీన్ని మీరు వైజ్ఞానికంగా సాధించగలరు. మీరు ఎత్తును న్యూ హైట్ పద్ధతి సహాయంతో కృత్రిమ యంత్రాపేక్ష లేకుండా, ఎలాంటి శారీరక హానికి గురికాకుండా పెంచుకోగలరు.

## వైజ్ఞానిక పద్ధతి

న్యూ హైట్ పద్ధతి ప్రత్యేకమైన స్విస్ సూత్రం ఆధారంగా గల క్రొత్త పద్ధతి. ఇది సంపూర్ణ దేహాన్ని పునఃసక్రియం చేస్తుంది ఎత్తును అధికం చేయడానికి కావ్వలసిన అన్ని అంశాలు—శరీర అంగ భంగిమ మరియు శరీరపు బిత్తు మర్యగం సంబంధం, ఆహారం-పోషణ మరియు ప్రత్యేకమైన వ్యాయామం ఇందులో చేర్చబడ్డాయి. న్యూ హైట్ పద్ధతి స్త్రీ పురుష భేదం లేకుండా అందరికీ సమానంగా లాభం చేకూరుస్తుంది. సులభంగా పాటించగల ఈ కార్యక్రమంలో సాగదీసే యంత్రాలు, మాత్రలు, మందులు, ఖరీదైన సాధనాలు—వీటి అవసరం ఏమాత్రం లేదు. మీకు అవసరమైనదల్లా న్యూ హైట్ పద్ధతి పని చేసే విధానపు జ్ఞానం మరియు పొడుగు ఎదగాలన్న మీ ఆకాంక్ష.

## మీ సంతృప్తికి హామీ, లేకపోతే మీ పైకం వాపసు

ఎత్తు అధికం అంటే ఎక్కువ సఫలత, పొడవైన వారు ఎదుటి లింగము వారిని ఎక్కువ ఆకర్షిస్తారని, మంచి ఉద్యోగాలు పొందగలరని, ఎక్కువ సంపాదించగలరని, అందరి మర్యాద మన్ననలకు పాత్రులవుతారని, పొట్టి వాళ్లతో పోలిస్తే జీవితంలో ఎక్కువ సుఖాన్ని పొందగలరని పరిశోధనలద్వారా తేలినది. ఎలాంటి షరత్తులు లేకుండా మీ పైకం వాపసు చేయబడుతుందనే హామీపై న్యూ హైట్ పద్ధతిని అనుసరించి చూడండి. 10 రోజుల లోపల మీకు పూర్తి సంతృప్తి లభించని పక్షంలో వెంటనే వెనుకకు పంపి మీ పైకం వాపసు పొందండి. (పి.ఎఫ్. ఛార్జీలు మినహాయించి)



న్యూ హైట్
(ఆర్డర్ డిపార్ట్‌మెంట్ ఎన్‌హెచ్-21) మెహతా మహల్, 15, మ్యాథ్యూ రోడ్, బొంబాయి-400 004.

సంతృప్తికి హామీ, లేకపోతే మీ పైకం వాపసు.

న్యూ హైట్ (ఆర్డర్ డిపార్ట్‌మెంట్ ఎన్‌హెచ్-21) మెహతా మహల్.
15, మ్యాథ్యూ రోడ్, బొంబాయి-400004. NH-21-TEL
SW 15

నేను పొడవు కావాలని కోరుతున్నాను. 10 రోజుల పాటు ఇంటిలో ఉచితంగా ఉపయోగించి ప్రయత్నించుటకై వెంటనే న్యూ హైట్ పంపు ప్రార్థన. నాకు పూర్తి సంతృప్తి లభించనిచో నేను అన్నీ త్రిప్పి పంపగలను, తక్షణమే పైకం వాపసు చేయగలరు (పి. ఎఫ్. ఛార్జీలు మినహాయించి)
సరియైన గదిలో ☐ గుర్తు పెట్టండి.

☐ రిజిస్టర్డ్ పోస్ట్ పార్సెల్ ద్వారా పంపండి. నేను రూ. 38 (మరియు రూ. 6, పి. ఎఫ్. ఛార్జీలతో) చెక్/డ్రాఫ్ట/పోస్టల్ ఆర్డర్/ఎమ్.ఓ నం.__________ తేది __________ ద్వారా పంపుతున్నాను.
☐ వి.పి.పి. ద్వారా పంపండి. పోస్ట్‌మాన్‌కు రూ. 44 చెల్లించుటకు అంగీకరిస్తున్నాను.

పేరు__________________________

చిరునామా__________________ సంతకం__________________

Interstellar


# ప రా కు

ఓ వైపు డైరెక్టర్... యిటువైపు వామనరావు. మిగతావాళ్ళు ముందుసీట్లో సర్దుకున్నారు.

"పిల్లలకి యిరుకు. మనం తిరిగి వచ్చిందాకా ఇక్కడే వుంటారు! ప్రొడక్షన్ మేనేజరు గారూ... హోటలతనికి చెప్పొచ్చారుగా? ఏం సాంబూ... వుంటారుగా... మళ్లీ యిప్పుడే వచ్చేస్తాం.. మీకేం భయం లేదు. హోటల్ రూమ్‌లో వుండండి?...'

సాంబు తల వూపేడు. అనుపమ బిక్క మొహం పెట్టి తండ్రి వైపు చూచింది.

కారు కదిలింది. కొంచెం దూరం వెళ్ళాక అసలు విషయంలోకి వచ్చాడు వామన్.

వాళ్ళు తీయబోయే సినిమా కథ చెప్పబోయి ఆగేడు.

'అసలు మేం కొత్త రైటర్స్‌ని ఇంట్రడ్యూస్ చేద్దామనుకొంటున్నామండీ కవిగారు. మీతో కథ డిస్కస్‌చేసి సంభాషణలు కూడా మీచేతే రాయిద్దామనుకొన్నాను. టైటిల్ సాంగ్ కూడా యిమ్మన్నా. మా నెక్స్ట్ పిక్చర్‌కు మాటలు మీరే రాయాలి. కాదంటే కుదరదు. యిప్పుడే చెప్తున్నా.'

'ముప్పరాజావల్లెలో పెళ్ళి వాళ్ళు దొరుకుతారా? రోడ్డుమీద పిల్లలు ఎలా వున్నారో?' పరమహంస ఆలోచనలు యీ రెండు అంశాల చుట్టే తిరుగుతున్నాయి.

వామనరావు కథలోకి వచ్చాడు. ఇంటర్వెల్‌దాకా కథ చెప్పేసరికి ముప్పరాజావల్లె రానే వచ్చింది. అక్కడ విచారిస్తే మర్నాడే కాదు వారంరోజులదాకా ఆ వూళ్లో వివరింటా పెళ్లే లేదని తెల్సింది.

అయితే బొమ్మా బొరుసే కరెక్ట్. పెళ్లివారి వూరు అప్పరాజావల్లె!

'పెళ్ళివారి వూరు చేర్చే పూచీ నాది గురూగారూ. దాన్ని గురించి ఆలోచింతకండి. మా కథ... కథలో క్లైమేక్స్ ఎలా వుంటే బాగుంటుందో మీరు చెప్పాలి. పేరున్న కథకులు. మీకది నిముషంలో పని. ప్లీజ్... కథను గూర్చి ఆలోచించరూ?'

గుడి — నది — కొండ... మూడూ వో చోటే వున్నాయి ఆ వూళ్లో. అక్కడ కూర్చొపెట్టి కథ చెప్పేడు వామనరావు.

'కథలో కొత్తదనం ఏమీ లేదండీ. మీ సినిమా వాళ్ళు యిలాంటి కాళ్ళూ, చేతులూ లేని కథల్ని తీసుకొంటారేం?'

'కాళ్ళూ చేతులూ, గుండెకాయ కూడా కథకు మీ నుంచే రావాలి గురూ...!'

కథను గురించి ఆలోచనలో పడూ కారెక్కాడు పరమహంస. అతను తప్ప కారులో మిగతా వారంతా యిరుగ్గా కూర్చున్నారు. కారు నిశ్శబ్దంగా వుంది. వింతో అవసరమైతే తప్ప డ్రైవరు కారు హారన్ కూడా వుపయోగించడం లేదు.

కారు విన్సో పూర్తనూ, జనసమ్మర్దం వున్న సెంటర్నను దాటింది. మలుపులు తిరిగింది పరమహంస బుర్రలో పడ్డ కథ కూడా ఎన్నెన్నో మెలికలు తిరిగింది. మార్పులు చేర్చుకొంది. కారు మెయిన్‌రోడ్డున పడ్డాక్లే అతని కథకూ వో రూపం వచ్చింది.

అప్పటిదాకా తను దేన్నీ గమనించే స్థితిలో లేడు.

'గురువుగారు బ్రహ్మాండంగా ఆలోచించారు. ఏట్లాగైనా కథకులు కథకులే.'

పరమహంస తను వూహించిన మార్పులు చేర్పులతో కథ, క్లైమేక్సు చెప్పాడు. అతను మాట్లాడుతుంటే దాన్ని టేప్ రికార్డ్ చేసేడు వామనరావు.

'యింతకీ మనం యిప్పుడెక్కడున్నాం? మా సాంబు, అనుపమ...'

'ఏమోయ్ డ్రైవర్? ఆ సెంటర్ దాటొచ్చామా? ఆపలేదేం అక్కడ?' డ్రైవరుమ కేకలేసేడు వామనరావు. కారు ఆగింది.

'ఆ సెంటర్ దాటి అయిదుమైళ్ళే వచ్చాంసార్.'

'అప్పరాజా పలె ...'

వామనరావు డోర్ తెర్చుకొని కారుదిగేడు. అతనితోపాటు అంతా దిగారు. పరమహంస కూడా దిగక తప్పలేదు.

వామనరావు చేతి గడియారంలో టైమ్ చూచుకొన్నాడు. చిరాకుపడ్డాడు.

'అప్పరాజా పల్లెంటే...మళ్ళీ వెనక్కివెళ్ళి దక్షిణానికి తిరిగి డొంక రోడ్డులో వెళ్ళాలి. యీ డ్రైవరుకు బుద్ధిలేదు. ముందుకు వెళ్ళటంతప్ప వెనక్కివెళ్ళే అలవాటు యీ వామనరావుకు లేదని తెలీదూ? ఛీ ఛీ ... అన్నట్టు డైరెక్టరుగారూ ...ప్రెస్ వాళ్ళకు మనం ఎంగేజ్‌మెంట్ కూడా యిచ్చినట్టు వున్నాంకదూ? ఓ! యిప్పటికే లేటయిపోయిందే! మైగాడ్. పన్‌చ్యుయాలిటీ మైన్‌టైన్ చేయటం నా వ్రతం. సారీ కవిగారూ...మీకు మా వల్ల, మాకు మీ వల్ల పెద్ద చిక్కొచ్చిపడింది. ఏంచేద్దాం?'

'సార్ అప్పరాజా పల్లె వెళ్ళే బస్సు అదుగో ఆగింది?'

'కవిగారూ – మళ్ళీ కలుద్దాం థేంక్యూ.'

వామనరావు కారెక్కాడు, అతనితోపాటు మిగతావాళ్ళూ ఎక్కారు. కారు నిముషంలో కనుమాపు దాటిపోయింది.

రోడ్డుకు అటుపక్క ఆగివున్న అప్పరాజా పల్లె బస్సు కదిలింది. పరమహంస రోడ్డుకు అడ్డంగా పరుగెత్తేడు. బస్సు అతడి పక్క నుంచి బరువుగా వెళ్ళింది.

బస్సు ఆగినచోట యిద్దరు పిల్లలు వొంటరిగా నిలబడ్డారు. పెద్దగా ఏడుస్తున్నారు చుట్టుపక్కల పరమహంస తప్ప పురుగు లేదు. ఆ పిల్లల్ని చూస్తుంటే పరమహంసకు సాంబు, అనుపమ గుర్తుకొచ్చారు–వొంటరిగా వాళ్ళేంచేస్తున్నారో? తనకోసం యిలాగే ఏడుస్తున్నారా? ఓ గాడ్! తన అజ్ఞానం ... పరాకూ ... ఛీ ఛీ...

'నాన్నా ... అమ్మా ... బస్సెక్కి వెళ్ళిపోయారూ...' యిద్దరు పిల్లల్లో చిన్నపిల్లవాడు నేలమీదపడి దొర్లుతూ ఏడుస్తున్నాడు. వాడిని ఎత్తుకొన్నాడు పరమహంస. బస్సు ఎక్కే పరుగులో పిల్లల్ని మర్చిపోయినట్టుంది తల్లిదండ్రులు!

తను? పెళ్ళి వాళ్ళ వూరు కనుక్కొనే పరుగులో పిల్లల్ని వదిలేసేడా? లేక సినిమా వాళ్ళ స్వార్థపు పరుగు మైకంలో పడిపోయాడా?

బస్సు అల్లంత దూరం వెళ్ళి ఆగింది. వెనక్కి వస్తోంది.

వామనరావు– అతని చూపు, ఆలోచనలు, ముందుకు తప్ప వెనక్కి వెళ్ళవు. అతను ఖరీదైన సినిమా మనిషి! తనకి ముందు చూపు, వెనకచూపు, పక్కచూపు ఏంలేవు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది తన స్థితి!

పరమహంస పిల్లల్నిద్దర్నీ పట్టుకొని రోడ్డు మధ్యగా నిలబడ్డాడు.

సాధారణ జనాన్ని ఎక్కించుకొని ముందుకు పరుగు తీసిన ఆ బస్సు పాపం నెమ్మదిగా వెనక్కి వస్తోంది. ఆగుతోంది.

అమ్మయ్య! యీ పిల్లలు తమ తల్లిదండ్రుల్ని కలుసుకొంటారు. కానీ తను? పరాకుగా చూడకుండా వదిలేసి వెళ్ళిన పిల్లల్ని కలుసుకోగలడా? ఏమైపోయారో పాపం?


* * *

అనుపమ తండ్రిని చూస్తూనే ఏడుస్తూ చంకెక్కి మెడను గట్టిగా కౌగిలించుకొంది.


'నీకు మరీ అంత పరాకు పనికిరాదు నాన్నా. కారు ఎక్కగానే మోహంలోపడ్డావా? మా ముందు నుంచి వెళ్తూ కూడా మమ్మల్ని చూడకపోతే ఎలా నాన్నా? మాకు ఏడుపు రాదూ?'

కారు వ్యామోహంలో పిల్లల్ని మర్చిపోయాడా తాను! కాదు! కథనుఏకాగ్రతలో...

'అసలు వాళ్ళ కథను గురించి నువ్వెందుకు ఆలోచించాలిట! నిన్ను కారులో చూచి మేము చేతులెత్తేం. అరిచాము. మమ్మల్ని చూచి కూడా వాళ్ళు కారు ఆపలేదు. వాళ్ళకెంత



ఇంగ్లాండులో వసంతరుతువు ఎలా ఉంటుందో భారతదేశంలో వేసవి అలా వుంటుంది !



**యూని - కూల్**

భారతదేశపు మొట్టమొదటి ఫైబర్‌గ్లాస్ ఎయిర్ కూలర్
యూని-కూల్ మాత్రమే మీకు వేసవిలో శీతాకాలపు చల్లదనాన్ని అందించగలదు.
(వాయిదా ప్రభుత్వోద్యోగులకు వాయిదాపద్ధతి కలదు.)

**రాజ్ కమల్స్,**

(గృహోపకరణములకు పెట్టిందిపేరు)
జైహింద్ టాకీసు రోడ్, బకింగ్‌హామ్ పేట పోస్టాఫీసుదగ్గర
విజయవాడ-2. ఫోన్: Off: 73704 pp. Res: 73515

తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు

**ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.**

**సృష్టి ఆర్ట్స్**

**ఉగాది కార్డులు**

బాపు రమణీయ రూపకల్పన



**వినియోగదారులకు సెట్‌లు**

బాపు సెట్ (5 కార్డులు) రు. 9-00
బాపు డబుల్ సెట్ (10 కార్డులు) రు. 16-00
ఎస్సార్టెడ్ సెట్ (6 కార్డులు) రు. 8-00
ఉగాది సెట్ (11 కార్డులు) రు. 15-00

**డీలర్లకు సెట్‌ల సౌకర్యం**

బాపు సెట్ 60 కార్డులు రు. 65-00
ఎస్సార్టెడ్ సెట్ 72 కార్డులు రు. 65-00
ఉగాది సెట్ 132 కార్డులు రు. 120-00

మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డర్‌లుగాని మాత్రమే పంపాలి. ఇతరమేమీ అంగీకరించబడవు. వి.పి.పి., లేదు.

**Cards Crafts Classics**
12-E Byramjung Bhahadur Lane
PostBox No. 2421 Madras-600002

SA-SUC/82-7

## బాధ్యత

బాధ్యత
తిరుగని
నాకు
అభిమానం
ఉదయపు నీడ !
జీవన
పోరాటానికి
దిగితే
అది
మధ్యాహ్నపు నీడ.

— బిట్టు

## పరాకు

కోపం వచ్చిందో తెల్సా? వెనక నుంచి గుం చూసి రాయి విసిరి కారు అద్దాలను పగలగొట్టాలనిపించింది. కానీ ఆ కారులో నువ్వున్నావుగా? అందుకని వూరుకొన్నాను. మరెప్పుడూ వాళ్ళతో వెళ్ళొద్దు నాన్నా. వాళ్ళు నిన్ను మోసం చేస్తారు. నాకు కోపం వస్తుంది తెల్సా?'

సాంబు వుక్రోషం చూస్తే, పరమహంసకు ముద్దొచ్చింది. ఏడుపొచ్చింది.

'వెళ్ళను బాబూ. తప్పయిపోయింది. ఇంకెప్పుడూ పరుగులెత్తను. పరాకుగా వుండనుగా?' సాంబును దగ్గిరికి తీసుకుంటూ గద్గద స్వరంతో అన్నాడు.

'మనం వెళ్ళాల్సింది అప్పరాజు, ముప్పరాజు తిప్పరాజు పల్లెల్లో ఏదీ కాదు నాన్నా. అసలు ఆ వూరి పేరులో 'పల్లె' లేదు. నువ్వు శుభలేక మర్చిపోతావని వూహించి, మనకోసం అమ్మ, తాతయ్యను పంపింది. అడుగో తాతయ్య.'

'ఇంతకీ ఆ వూరి పేరేమిటండీ అసలు?'

'ఆదర్శపురం.'

'ఆ... అవునవును. గుర్తొచ్చింది. శుభలేఖలో ఆ పేరే చదివేను.'

'ఆదర్శాలు చెప్పే రచయిత కూడా అంత మంచి వూరిపేరును కూడా మర్చిపోతే ఎలా నాన్నా?' అని సాంబు తండ్రిని నిలేయలేదు. తండ్రిని చూచి నవ్వేడు!

పరమహంస తన పరాకును తల్చుకొని తానే సిగ్గుగా నవ్వుకొన్నాడు!